




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పార్క్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 223 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
బుధవారం 19 మార్చి 2025
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# మినరల్ వాటర్ ప్లాంట్ల

# యజమానుల ఘరానా మోసం

**మినరల్ వాటర్ పేరుతో బోరు నీరు సరఫరా**

**మామూళ్లకు అలవాటు పడ్డ అధికారులు**

## ఉభయ కర్నూలు నంద్యాల జిల్లాలో లెక్కకు మించి వాటర్ ప్లాంట్లు



**ప్రజల ఆరోగ్యంతో జలగాటం**





మార్చి 19 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు నంద్యాల జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్లు యజమానులు ఘరానా మోసానికి తెర తీశారు. బోరు వాటర్ లో వివిధ రకాల రసాయనాలు కలిపి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. ప్రస్తుత సమాజంలో మినరల్ వాటర్ వినియోగం ఎక్కువగా ఉంది. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో వాటర్ ప్లాంట్ పుట్టగొడుగు ల్లా పుట్టుకొస్తున్నాయి. మినరల్ వాటర్ కు కలపాల్సిన రసాయనాలు కాకుండా నాసి రకం తక్కువ ధరకు వచ్చే రసాయనాలు కలిపి బోరు వాటర్ ని సరఫరా చేస్తున్నారు. ఇంత మోసం జరుగుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి తనిఖీలు చేయకుండా మాములకు అలవాటు పడ్డారు అన్న విమర్శలు సర్వత్రాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం మినరల్ వాటర్ కు ప్రజలు అలవాటు పడ్డారు. హెూటల్లో రెస్టారెంట్ లో కూడా వాటర్ వినియోగం ఎక్కువగా ఉండడంతో మినరల్ ప్యాంట్ యజమానులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఎండలు మండుతున్నాయి. తాగు నీటి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. డబ్బులు పెట్టి నీటి ని కొనుక్కోవాల్సిన పరిస్థితి ప్రజల అవసరాన్ని ఆస రా చేసుకొని కొందరు నీళ్ల దందాకు శ్రీకారం చుడు తున్నారు. ఇష్టారాజ్యంగా శుద్ధజల ప్లాంట్లను నెలకొ ల్పుతున్నారు. నిబంధనలకు తిలోదకాలిస్తూ మినర ల్ వాటర్ పేరిట బోరు నీటిని అమ్ముతున్నారు. అం దినకాడికి దండుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగా టమాడుతున్నారు. తనిఖీలు చేపట్టాల్సిన అధికారు లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు మాములకు అలవాటు పడడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారను ప్రజలు విమర్శిస్తున్నారు.

పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

### మినరల్ వాటర్ పేరుతో.. బోరు నీరు సరఫరా

మినరల్ వాటర్ పేరుతో కొంతమంది వ్యాపారులు మామూలు నీటిని సరఫరా చేసి అక్రమంగా డబ్బు సంపాదనకు తెరలేపారు. వేసివి కాలంలో మినరల్ వాటర్ పేరుతో యజమానులు ఘరానా మోసానికి పాల్ పడుతున్నారు. పడుతున్నారు. (బోరు నీరు) ప్లాంట్లు పుట్టగొడుగు ల్లా పుట్టుకొస్తున్నాయి. బోరు నీటికి కొన్ని రసాయనాలు కలిపి మినరల్ వాటర్ పేరుతో అమ్మకాలు జరుపుతున్నా పట్టించుకునే వారులేరు. జిల్లాలో ఎ లాంటి అనుమతులు తీసుకోకుండా చాలా మంది మినరల్ వాటర్ పేరుతో నీటిని విక్రయిస్తున్నారు. అయినా అధికారుల ధృష్టికి రాకపోవడం అనుమానా లకు తావిస్తోంది. ఉమ్మడిజిల్లా కేంద్రంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లలో అనేక వాటికి అనుమతులు లేవని తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఉండగా, వాటిలో 90శాతం మేర ఎక్కడా కూడా నిబంధనలు పాటించడం లేదు.



### అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు

అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగునీరేనని వైద్యులు చెబుతున్నారు. కాచి, వడబోసి తాగమని స లహా ఇస్తుంటారు. ప్రజలు మినరల్ వాటర్ కు పూర్తిగా అలవాటు పడ్డారు ఒక్కరు కూడా నీళ్లను కాచి వడ పోసి తాగడం లేదు. ఏ నీ ఆశ్రగా చేసుకొని అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చే రడం మూలంగా అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. మినరల్ వాటర్ పేరుతో జరుగుతున్న వి క్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడు తున్నారు. పూర్తిగా శుభ్రం చేయని నీటిలో ఈకొళి బ్యాక్టీరియా, కోలీఫార్మా ఎక్కువగా ఉండటం అనారో గ్యానికి కారణం అవుతుంది. వీటివల్ల టైఫాయిడ్, కా మెర్లు, అతి-సారం, కడుపుమంట, గొంతు సంబంధి త వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ లలో తనిఖీలు నిర్వహించి కచ్చితమైన రసాయనాలు వాడుతున్నారా లేదా ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుకున్నారు.

### నిబంధనలు తప్పనిసరి పాటించాలి

ఆధునిక యంత్రాల సహాయంతో నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్గా తయారు చేయాల్సి ఉం టుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేస్తారు. ఆ నీ టిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి కా ర్బన్, మైక్రాన్ ఫిల్టర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉం టుంది. తరువాత మరో కంపార్ట్మెంట్లోకి నీటిని పంపి అల్ట్రా వైలెట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎ టువంటి సూక్ష్మ క్రిములు లేకుండా మార్చాల్సి ఉం టుంది. చివరి దశలో ఆక్సీజన్ పంపడం ద్వారా ఆక్సీ కరణ జరిపి రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి. అనంతరం ప్రతీ లీటర్ నీటిలో 75 ఎంఎల్ కాల్షియం, 35 ఎంజీ మెగ్నీషియం, 0.3 ఎంజీ ఐరన్ ఉండేలా చూడాలి. క్లోరైడ్ ఒక మిల్లీగ్రామ్ మించకుం డా జాగ్రత్తలు వహించాలి. ఇలా తయారు చేసిన నీ రు వారం రోజుల లోపు వినియోగించాలి. ప్రతి ఆర్ వో ప్లాంట్లో ఆహార కల్తీ తనిఖీ భారత ప్రమాణ సంస్థ (ఐఎస్ఐ)లోని 145, 43 సెక్షన్ల కింద రిజిస్టర్ కావాలి. అయితే జిల్లాలో ఈ నిబంధనలన్నీ కాగితా లకే పరిమితం కావడం గమనార్హం. పెళ్లిళ్లు, ఇతర కార్యాలలో వాటర్ క్యాన్ల వినియోగం పెరిగిపోవ డంతో వ్యాపారులు బోరు నీటిని వ్యాన్లలో నింపి అం దులో కొన్ని రసాయనాలను కలిపి విక్రయిస్తున్నా రనే ఆరోపణలున్నాయి.

### నిద్ర మత్తులో అధికారులు

అక్రమ నీటి వ్యాపారం సంబంధిత అధికారులకు తెలిసినా తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని ప్లాంట్లు ని ర్వహిస్తున్నా పట్టించుకోకపోవడం అనుమానాలకు దారితీస్తోంది. ఉమ్మడిజిల్లాలో 500 పై చిలుకు మినరల్ వా టర్ ప్లాంట్లు, ఆర్వో ప్లాంట్ల పేరుతో నీటి విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒక చిన్న గదిలో నిర్వాహకులు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్లాంట్లలో తయారు చేసిన నీటిని 20 లీటర్ల క్యాన్కు రూ. 20, కూల్ వాటర్ అయితే రూ. 40 చొ ప్పున అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం మిన రల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐఎస్ వో స్టాండర్డ్స్ పాటించాలి. కానీ అలా పాటించాలంటే సు మారు రూ. 25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు పెట్టుబడి అవసరం ఉ ంటుంది. అయితే చాలా మం ది అంతంత పెట్టుబడి పెట్టలేక తక్కువ ఖర్చుతో నిబంధనలకు విరుద్ధంగా మినరల్ వాటర్, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ నీటి వ్యాపారం చేస్తున్నారు.





# బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది: సీఎం చంద్రబాబు

**మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.**

**ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు.**

ఢిల్లీ, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్ గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉ ంది. గేట్స్ ఫౌండేషన్తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి

**ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**

హైదరాబాద్, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బలంగా వాదనలు వినిపించాం. ఏళ్లుగా వాయిదా పడుతున్న కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించాం. భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు. ఎస్సీ వర్గాలకు నేను సీఎంగా ఉన్నప్పుడైనా న్యాయం చేయాలని బలంగా నమ్మాను. సమన్వయం చేసుకుంటూ శాసనసభలో అందరినీ కూడగట్టాం. బిల్లును ఎవరూ వ్యతిరేకించే సాహసం చేయలేదు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా 15 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. ఎస్సీల్లో గ్రూప్-1కు ఒక శాతం, గ్రూప్-2కు 9 శాతం, గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాం. అతి తక్కువ జనాభా కలిగి అభివృద్ధి ఫలాలు ఆశించిన వారిని గ్రూప్-1లో ఉ ంచాం.



### మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవు

ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పాడ్డాక అసెంబ్లీలో చెప్పా. దీనిపై కేంద్రానికి తీర్మానం పంపాలని కోరాం. తీర్మానం ప్రవేశపెడితే నాతో పాటు సంప్ర వెంకట వీరయ్య, సంపత్ను సభ నుంచి బహిష్కరించారు. మేం పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో ఆనాడు సభఏకగ్రీవంగా ఆమోదించాల్సి వచ్చింది. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ఏనాడూ తీసుకెళ్లలేదు. మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవు. వ్యక్తిగతంగా మంచి సంబంధాలు ఉన్నాయి. నాకంటే మోదీ, కిషన్రెడ్డిని ఆయన ఎక్కువగా నమ్ముతున్నారు. భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు" అని రేవంత్రెడ్డి అన్నారు.

పాకిస్థాన్‌కు సున్నిత సమాచారం చేరవేత..

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్టు

**పాకిస్థాన్ నిఘా సంస్థకు సున్నితమైన సమాచారాన్ని లీక్ చేశారన్న ఆరోపణలతో కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్ ప్రదేశ్ ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు.**

లఖ్‌కువూ, మార్చి 19, (రిపబ్లిక్ న్యూస్): పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐక్కు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తరప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్కు చెందిన ఏజెంట్ కలిసి కుట్ర పన్నుతున్నట్లు సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్ అతడికి ఫేస్బుక్లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌లో ఉ ద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉ ందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్ హజ్రత్పూర్ ఆర్డ్నెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్ బుక్ లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో గగన్యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు వెల్లడించారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్




# చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1900: ఫ్రెంచ్ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడ్రిక్ జోలియట్ జననం. (మరణం. 1958) (చిత్రంలో)
- 1952: తెలుగు సినిమా నటుడు మోహన్ బాబు జననం.
- 1954: భారత విద్యావేత్త ఇందూ షాలిని జననం.
- 1955: అమెరికన్ నటుడు, నిర్మాత, సంగీతకారుడు బ్రూస్ విల్లీస్ జననం.
- 1966: ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన పేరు గాంచిన పోలీస్ ఉన్నతోద్యోగి చదలవాడ ఉమేశ్ చంద్ర జననం.
- 1982: ఆచార్య జె.బి.కృపలానీ మరణం.
- 1984: భారత దేశ సినిమా నటి తనూశ్రీ దత్తా జననం.
- 2008: సినీనటుడు రఘువరన్ మరణం. (జననం. 1958)


ఫ్రెడ్రిక్ జోలియట్


మోహన్ బాబు


బ్రూస్ విల్లీస్


ఉమేశ్ చంద్ర



ఆచార్య జె.బి.కృపలానీ


తనూశ్రీ దత్తా


రఘువరన్

రిపబ్లిక్ స్పోర్ట్స్

## విరాట్ సహచరుడు.. అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్ హీరో.. ఇప్పుడు ఐపీఎల్లో అంపైర్!

**ప్లేయర్‌గా అవకాశాలు రాకపోతే ఆ ఫీల్డ్ను వదిలేసేవారు చాలామంది ఉంటారు. కానీ, ఆటపై మమకారం ఉంటే అందులో కొత్త బాధ్యతలు తీసుకొనేందుకు మరికొందరు సిద్ధంగా ఉంటారు.**




అండర్-19 వరల్డ్ కప్లో అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించిన విరాట్ కోహ్లి ఇప్పుడు భారత క్రికెట్లో పెద్ద స్టార్. అలాగే రవీంద్ర జడేజా కూడా కీలక ఆటగాడు. మరి ఆ వరల్డ్ కప్ ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన క్రికెటర్ ఎలాంటిస్థాయిలో ఉండాలి. కానీ, అతడు మాత్రం అంతర్జాతీయ క్రికెట్లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే ఐదేళ్ల కిందటే ఆటకు వీడ్కోలు పలికాడు. ఇప్పుడు కొత్త పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యాడు. విరాట్, రవీంద్ర జడేజా ఇంకా ఐపీఎల్లో ఆడుతున్న సంగతి తెలిసిందే. వీరి సహచరుడు తన్మయ్ శ్రీవాస్తవ మాత్రం అంపైర్ బాధ్యతలు నిర్వర్తించేందుకు సిద్ధమయ్యాడు. ఈమేరకు ఇప్పటికే అతడి ఎంపికపై అధికారికంగా ప్రకటన వెలువడింది. శ్రీవాస్తవ ప్రొఫెషనల్ క్రికెట్కు ఐదేళ్ల కిందటే వీడ్కోలు పలికాడు. దేశవాళీ క్రికెట్కు సేవలందిస్తున్నాడు. వ్యాఖ్యాతగానూ మారాడు. ఇప్పుడు బీసీసీఐ ఐపీఎల్ సీజన్ కోసం అతడిని అంపైర్గా ఎంపిక చేసింది. ఈమేరకు ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. " నిజమైన ఆటగాడు మైదానం వీడాలనుకోడు. ఇక్కడ పాత్ర మాత్రమే మారింది. తన్మయ్ శ్రీవాస్తవకు ఆల్ ది బెస్ట్. ఆటపై అభిరుచితో నూతన బాధ్యతలు చేపట్టిన తన్మయ్కు శుభాకాంక్షలు" అని పోస్టు చేసింది.

### అతడి ఇన్నింగ్సే కీలకం..

2008 అండర్-19 వరల్డ్ కప్ను టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. విరాట్ కోహ్లి నాయకత్వంలో విజేతగా నిలిచింది. ఫైనల్లో భారత్ 159 పరుగులకే ఆలౌటైంది. దక్షిణాఫ్రికా ఎదుట 160 పరుగులను మాత్రమే లక్ష్యంగా నిర్దేశించింది. ఇందులో శ్రీవాస్తవ మూడో నంబర్లో బ్యాటింగ్కు వచ్చి 46 పరుగులు చేశాడు. అతడే టాప్ స్కోరర్. లేకపోతే టీమ్ ఇండియా పరిస్థితి ఇంకా దారుణంగా మారేది. విరాట్ కోహ్లి 19 పరుగులు చేశాడు. ఆ తర్వాత భారత బౌలర్లు విజృంభించి 103/8కు పరిమితం చేసినప్పుడు వర్షం వచ్చింది. చివరికి డక్ వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం టీమ్ ఇండియా 12 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## ఒడిశా షెడ్యూల్ పూర్తి.. మహేశ్, ప్రియాంక ఫొటోలు వైరల్

**ఎస్ఎస్ఎంబీ 29 ఒడిశా షెడ్యూల్ పూర్తైంది. చిత్రబృందం హైదరాబాద్‌కు పయనమైంది.**



ప్రముఖ దర్శకుడు రాజమౌళి, నటుడు మహేశ్ బాబు కాంబినేషన్‌లో ఒక భారీ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబి 29గా ఇది ప్రచారంలో ఉంది. ప్రియాంకా చోప్రా కథానాయిక. గత 15 రోజుల నుంచి ఈ సినిమా చిత్రీకరణ ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జరుగుతోంది. సిమిలిగుడ సమీపంలోని మాలి, పుట్సీల్, బాల్డ ప్రాంతాల్లో నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మంగళవారం రాత్రి ఒడిశా షెడ్యూల్ పూర్తైంది. దీంతో నటీనటులను చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. సెట్కు చేరుకొని నటీనటులు, ఇతర చిత్రబృందంతో ఫొటోలు దిగారు. పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కదం నేతృత్వంలో పలువురు ప్రజాప్రతినిధులు చిత్రబృందాన్ని కలిశారు. ఇక్కడి ప్రకృతి అందాలు తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఇదొక స్వర్గసీమ అని వర్ణించారు. జిల్లా యంత్రాంగం, ప్రజల సహకారం ఎప్పటికీ మరువలేమని కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు థాంక్స్ నోట్ను అధికారులకు అందించారు. యూనిట్ సభ్యులందరూ మంగళవారం రాత్రే అక్కడినుంచి హైదరాబాద్కు బయలుదేరగా.. నటీనటులు, రాజమౌళి బుధవారం ఉదయం ఆ ప్రాంతాన్ని వీడారు. బయలుదేరే ముందు హీరో మహేశ్ను జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ, జయపురం సబ్ కలెక్టర్ సస్యరెడ్డి, ఇతర అధికారులు కలిసి ఫొటోలు దిగారు.








రిపబ్లిక్ సినిమా CINEMA

## అదీ ఒక టైటిలేనా..?: అక్షయ్ చిత్రంపై జయా బచ్చన్ విమర్శలు

**అక్షయ్ కుమార్ హీరోగా నటించిన చిత్రంపై జయాబచ్చన్ విమర్శల వర్షం కురిపించారు. ఓ జాతీయ మీడియా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె అక్షయ్ సినిమాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.**



బాలీవుడ్ నటుడు అక్షయ్కుమార్ నటించిన 'టాయిలెట్: ఏక్ ప్రేమ్కథ చిత్రంపై బాలీవుడ్ నటి, ఎంపీ జయాబచ్చన్ తీవ్ర విమర్శలు చేశారు. ఆ సినిమా తాను చూడలేదని అన్నారు. ఆ సినిమా టైటిల్ను ఉద్దేశించి మాట్లాడుతూ.. అదేం పేరంటూ కామెంట్స్ చేశారు. అదొక ఫ్లాప్ సినిమా అంటూ జాతీయ మీడియా నిర్వహించిన కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. "సినిమాలు చూసే విషయంలోనూ నేను కొన్ని పరిమితులు ఫాలో అవుతుంటా. 'టాయిలెట్: ఏక్ ప్రేమ్కథ' పేరు నాకు ఏమాత్రం నచ్చలేదు. ఒక్కసారి ఆ టైటిల్ చూడండి. అలాంటి పేరు ఉన్న సినిమాలు చూడాలని నేను ఎప్పుడూ అనుకోను. అసలు అదేం పేరు? నిజంగా అది కూడా ఒక పేరేనా?" అని ప్రశ్నించారు. అనంతరం ఆమె కార్యక్రమంలో పాల్గొన్న ప్రేక్షకులను ఉద్దేశించి.. 'ఇలాంటి టైటిల్స్ ఉన్న చిత్రాలు చూడాలని మీరు కోరుకుంటారా? అని అడిగారు. కొంతమంది చేతులు ఎత్తగా.. "ఈ కార్యక్రమంలో ఇంతమంది ఉండగా.. కేవలం నలుగురు మాత్రమే ఇలాంటి సినిమాలు చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇది నిజంగా బాధాకరం. కాబట్టి ఇది ఫ్లాప్ సినిమా. ఇప్పుడున్న రోజుల్లో రాజకీయ పార్టీలు సైతం సినిమాలు రూపొందిస్తున్నాయి. దాని గురించి మాట్లాడాలంటే ఇప్పుడు చాలా సమయం పడుతుంది. ఇది కూడా అలాంటి ప్రచార చిత్రమే" అని ఆమె అభిప్రాయం వ్యక్తంచేశారు. అక్షయ్కుమార్, భూమి ఫడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమే 'టాయిలెట్: ఏక్ ప్రేమ్కథ'. శ్రీ నారాయణ్ సింగ్ దీనికి దర్శకత్వం వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మరుగుదొడ్ల కొరతను ఎత్తి చూపుతూ దీనిని రూపొందించారు. తన భార్య కోరిక మేరకు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించడానికి ఒక వ్యక్తి ఏం చేశాడు? అనే ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కించారు. 2017లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు వసూలు చేసి విజయాన్ని అందుకుంది.

## ఆరోగ్యం

# వంటల్లో వాడే కొన్ని పదార్థాలు రుచిని పెంచినప్పటికీ క్యాన్సర్‌ని కూడా తీసుకొస్తాయట, వీటిని ఎంత తగ్గిస్తే అంత మంచిది

ప్రతి ఇంట్లోనూ కిచెన్ ఉంటుంది. ఇక్కడే వంటలు చేస్తాం. మన ఇంట్లోని వారిని హెల్దీగా, ఆరోగ్య సమస్యలకి దూరంగా ఉంచుతాం. అందుకే, వంటిల్లే ఆ ఇంటి వైద్యశాల అని చెప్పొచ్చు. ఇక్కడ బోలెడు రకాల ఆహార పదార్థాలు ఉంటాయి. వీటితోనే వంటలు చేస్తుంటాం. కానీ, కొన్ని పదార్థాలు ఆరోగ్యానికి అంత మంచివి కావు.

ప్రతి ఒక్కరి వంటింట్లో చాలా రకాల వస్తువులు, ఆహార పదార్థాలు ఉంటాయి. ఇవన్నీ కూడా మనం వంటల్లో వాడతాం. అయితే, ప్రతి పదార్థం కూడా ఆరోగ్యాన్ని కాపాడుతుందనే చెప్పలేం. ఎందుకంటే, వాటిని తయారుచేసేటప్పుడు వాడే కొన్ని పదార్థాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యల్ని తీసుకొస్తుంది. ఈ వస్తువులు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన సమస్యలతో లింక్ అయి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటి గురించి తెలుసుకుని వాటిని దూరంగా ఉంచడమే మంచిదని తెలుస్తోంది.



### రిఫైండ్ ఆయిల్




మనం వాడే రిఫైండ్ ఆయిల్‌ని చాలా రకాల కెమికల్స్‌తో తయారు చేస్తారు. ఇవన్నీ కూడా బాడీకి చాలా ప్రమాదకరం. సరైనట్లుగా తయారవ్వడానికి ఈ నూనెల్ని హైడ్రోజనేషన్ చేస్తారు. ఇది ట్రాన్స్ ఫ్యాట్స్ ఏర్పడటానికి దారితీస్తుంది. ఈ ట్రాన్స్ ఫ్యాట్స్ కారణంగా లివర్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణశయాంతర వ్యాధులు, క్యాన్సర్, ప్రధానంగా బ్రెస్ట్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి సమస్యలకి కారణమవుతుంది. కాబట్టి, వీటి వాడకాన్ని తగ్గించాలి. వీటి బదులు కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్స్, సహజ విత్తన నూనెల్ని వాడండి. అవి వేరుశనగనూనె, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనె, ఆవాల నూనెల్ని వాడండి. వెన్నని కూడా వాడొచ్చు. అదే విధంగా, నూనెల్ని మళ్లీ మళ్లీ వేడి చేయొద్దు.

### పంచదార




ఉదయాన్నే కాఫీ, టీలలో పంచదార వేస్తుంటాం. అలానే జ్యూస్‌లు, స్వీట్ రెసిపీలు, ఇతర వంటకాల్లోనూ కూడా పంచదారని వాడతాం. ఇలా పంచదారని ఎక్కువగా తీసుకోవడం వల్ల బాడీలో క్యాన్సర్ సెల్స్ పెరుగుతాయి. కాబట్టి.. పంచదారని ఎంత వీలైతే అంత దూరంగా ఉంచడం చాలా ఉత్తమం. దీని వల్ల క్యాన్సర్ మాత్రమే కాదు, బరువు పెరగడం, బీపి, షుగర్ వంటి సమస్యల నుంచి ముందుగానే తప్పించుకోవచ్చు.

### క్యాన్డ్ ఫుడ్స్



క్యాన్డ్ ఫుడ్స్ కూడా చాలా కన్వీనియెంట్‌గా ఉంటుందని చాలా మంది వాడతారు. కానీ, ఇందులో క్యాన్సర్‌కి కారణమయ్యే బైస్ఫోనియా ఉంటుంది. ఇది క్యాన్స్ లైనింగ్‌లో ఉంటుంది. బిపిఏ కూడా ఫుడ్‌లో ఉంటుంది. ముఖ్యంగా క్యాన్స్‌లో వచ్చే ఫుడ్‌లో , అసిడిక్ లాంటి ఫుడ్‌లో ఉంటుంది. ఈ కెమికల్ కారణంగా క్యాన్సర్ వచ్చే రిస్క్ పెరుగుతుంది. కాబట్టి, వీటి బదులు వేరే రకాలైన ఫుడ్స్ తీసుకోవడం మంచిది.

### ప్రాసెస్డ్ మీట్



ప్రాసెస్డ్ మీట్ కూడా నేటి కాలంలో చాలా మంది వాడుతున్నారు. దీని వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా కొలొరెక్టల్ క్యాన్సర్ వస్తుంది. ఇందులో ఎక్కువగా నైట్రేట్స్, నైట్రైట్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల నైట్రోసామైన్స్ లా కన్వర్ట్ అవుతాయి.దీనిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ డెవలప్ అయ్యే ఛాన్స్ ఉంది. దీని బదులు హెల్దీ ప్రోటీన్ సోర్సెస్ తీసుకోండి.

### పాలు, పాల పదార్థాలు



ఎక్కువ పాలు రావడానికి చాలా మంది ఆవులు, గేదెలకి హార్మోన్స్‌ని వాడుతున్నారు. ఇవి వాటి పాలలో స్రవించి మన వరకి వస్తున్నాయి. వీటిని తీసుకోవడం వల్ల ఇన్‌ఫెర్టిలిటీ, థైరాయిడ్, ఎండోక్రినల్ సమస్యలు వస్తాయి. కాబట్టి, ఈ పాలు, పాల పదార్థాలను కూడా వాడడం తగ్గించాలి.

### అల్యూమినీయం ఫాయిల్



అల్యూమినియం ఫాయిల్‌ని కూడా చాలా రకాలుగా వాడతారు. వీటిని చపాతీలు, రోటీలు ప్యాక్ చేసేందుకు వాడతారు. బయట హెూటల్స్‌లో ఫుడ్ ప్యాకేజింగ్‌కి వాడతారు. అయితే, కొన్ని అసిడిక్ ఫుడ్స్‌ని మనం ఈ ఫాయిల్ పేపర్‌లో వండినా, స్టోర్ చేసినా ఇది అల్యూమినీయం పెరగడానికి దారితీస్తుంది. ఇది బాడీలో ఎఫెక్ట్ చూపిస్తుంది. ఎక్కువ రోజులు వాడితే దీని వల్ల కూడా క్యాన్సర్ వచ్చే రిస్క్ పెరుగుతుంది. కాబట్టి, దీనిని వాడకపోవడమే మంచిది.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.